VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 8 సంచిక : 338

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 20 ఏప్రిల్ 2025


## ప్రకాశం జిల్లాలో జీరో సైబర్ క్రైం

- 30 ఫోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు
- ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసుల విధి నిర్వహణ
- జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం
- కొత్తగా 10 పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు
- హోం మంత్రి వి అనిత







**అమరావతి,కలంకౌంటర్ :** గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణా కార్యకలాపాలను అరికట్టడంతో పాటు..ప్రజలకు భరోసానిచ్చేలా టెక్నాలజీ సాయంతో ఇన్విజిబుల్ పోలీస్.. విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. పోలీసుల భద్రత, వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ప్రతి జిల్లాలో ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లాలో గత మూడు నెలలుగా జీరో సైబర్ క్రైమ్ సాధ్యం చేశామని పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ విభాగం అందిస్తోన్న సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు. గుంటూరు, బాపట్ల ప్రాంతాల్లో సైబర్ నేరాలను అదుపు చేయడమే కాకుండా రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రైవేట్ బృందాల సహకారం తీసుకుని సైబర్ నేరాలను పూర్తిగా తగ్గిస్తామన్నారు. నియంత్రిస్తాం నెల్లూరు జిల్లా సహా అన్ని చోట్ల సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గుంటూరు రేంజ్ పరిధిలో పోలీసు న్నతాధికారులతో హోంమంత్రి అనిత గుంటూరులోని పోలీస్ కార్యాలయం వేదికగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 ఫోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేశామని హోంమంత్రి వెల్లడించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు తమ కర్తవ్యం నిర్వహిస్తున్నారన్నారు. హైకోర్టు, రాజధాని, సచివాలయం, రాజకీయ పార్టీ కార్యాలయాలు, నాయకుల నివాసాల నేపథ్యంలో గుంటూరులో మరింత భద్రత పెంచడంపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ల ఆధునికీరణపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. కొత్తగా 10 పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాదనలు వచ్చాయని వాటి ఏర్పాటు దిశగా ముందుకెళతామన్నారు. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో జగన్ ప్రభుత్వం నియామకం చేపట్టలేదని హోంమంత్రి అనిత విమర్శించారు. మాజీ మంత్రి రోజా వంటి వైసీపీ నాయకుల అసభ్యకర వ్యాఖ్యలు, విమర్శల తీరు వారి సంస్కారానికి నిదర్శనమని మీడియా ప్రతినిధి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. వైసీపీ నాయకులు పోలీసులను కూడా బెదరించి అప్పర్ హ్యాండ్ తీసుకోవాలనుకుంటున్నారని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను ఉద్దేశించి హోంమంత్రి అన్నారు. గోరంట్ల మాధవ్ విషయంలో పోలీసుల పొరపాటు ఉందని తేలినందునే సస్పెన్షన్ చేసినట్లు స్పష్టం చేశారు. వైసీపీ చర్యలకు కాలం సమాధానం చెబుతుందన్నారు. చట్టప్రకారం శిక్షించడంపై మరింత దృష్టి సారిస్తామని హోంమంత్రి తెలిపారు. వైసీపీ పాలనలో సీసీ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం, బాడీ వార్న్ కెమెరా వ్యవస్థల విధ్వంసం జరిగిందని హోంమంత్రి అనిత ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.10-12 కోట్లు ఖర్చు పెట్టి ఆ విభాగాలకు తిరిగి ఊపిరి పోసిందన్నారు. సీసీ కెమెరాల ద్వారా 70 శాతం కేసులలో నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. టెక్నాలజీ, వసతుల కల్పన ద్వారా పోలీసుల్లో కొత్త ఉత్తేజం నిండిందన్నారు. ఎస్పీ పరిధిలో ప్రతి జిల్లాలో 5-10వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా లక్ష్యం నిర్దేశించుకుని ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. నిందితులను పసిగట్టడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఇళ్లు, దుకాణాలు, ప్రైవేట్ పాఠశాలల వద్ద కూడా స్వచ్ఛందంగా సీసీలను ఏర్పాటు చేసుకోవాలని హోంమంత్రి పిలుపునిచ్చారు. డ్రోన్ వస్తే పేకాట రాయుళ్ళు, తాగుబోతులు,మోసగాళ్లు భయపడి పారిపోయే పరిస్థితిలో పోలీసులు పని చేస్తున్నారన్నారు. కోటప్పకొండలో అంత రద్దీ సమయంలో కూడా డ్రోన్ వల్లే ఎక్కడా చిన్న ఇబ్బంది రాకుండా పటిష్ట నిఘా పెట్టడం సాధ్యమైందన్నారు. బాపట్లలో 16 కిలోమీటర్ల పరిధిలో బీచ్, తీర ప్రాంతం నేపథ్యంలో పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా వీకెండ్ లో పటిష్ట నిఘా పెట్టామన్నారు. అక్కడి గజ ఈతగాళ్లను గుర్తించి ఎస్డీఆర్ఎఫ్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించి రెస్క్యూలో మరిన్ని మెళకువలు నేర్పించి

- 2లో

## రేపు, ఎల్లుండి గుజరాత్ లో ఏపీ మంత్రి నారాయణ బృందం పర్యటన

- రెండ్రోజుల పాటు గుజరాత్ లో పర్యటించనున్న మంత్రి నారాయణ, అధికారులు
- అమరావతి నిర్మాణంలో భాగంగా అధ్యయనం
- పలు ప్రదేశాలను సందర్శించనున్న మంత్రి నారాయణ బృందం

**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ, పలువురు అధికారులు రేపు, ఎల్లుండి గుజరాత్ లో పర్యటించనున్నారు. మంత్రి నారాయణ, ఆయన బృందం అమరావతి నిర్మాణంలో భాగంగా అధ్యయనానికి వెళుతున్నారు. మంత్రి నారాయణ వెంట సీఆర్డీఏ కమిషనర్, ఏడీసీ, గ్రీనింగ్ కార్పొరేషన్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. ఏప్రిల్ 20న మంత్రి నారాయణ బృందం ఏక్తానగర్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని పరిశీలించనుంది. పటేల్ విగ్రహం పరిసర ప్రాంతాలను మంత్రి బృందం అధ్యయనం చేయనుంది. అహ్మదాబాద్ శివారులోని గిఫ్ట్ సిటీని పరిశీలించనున్నారు. యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ప్లానింగ్ అండ్ టెక్నాలజీని సందర్శించనున్నారు. అనంతరం, రేపు రాత్రి అహ్మదాబాద్ లోని స్పోర్ట్స్ సిటీని పరిశీలించనున్నారు. మంత్రి నారాయణ బృందం ఎల్లుండి ఏప్రిల్ 21న సబర్మతి రివర్ ఫ్రంట్ ను పరిశీలించనుంది.




## మిథున్ రెడ్డిని 8 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

- ఏపీలో లిక్కర్ స్కాం ప్రకంపనలు
- విచారణ ముమ్మరం చేసిన సిట్
- మిథున్ రెడ్డిని పలు కోణాల్లో ప్రశ్నించిన సిట్




**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన మద్యం విధానం, ధరల నిర్ణయం, బ్రాండ్ల ఎంపిక, మద్యం సరఫరాదారులతో కుమ్మక్కు వంటి ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది. ఈ క్రమంలో పలువురు కీలక వ్యక్తులను విచారిస్తోంది. ఈ క్రమంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిట్ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డిని, అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ముఖ్యంగా కొన్ని డిస్టిలరీలకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చేసిన కొనుగోళ్లు... రాజ్ కసిరెడ్డితోనూ, ఆయన అనుచరులు చాణక్యరాజ్, అవినాశ్ రెడ్డిలతో ఉన్న సంబంధాలపైనా మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. వారితో ఆర్థిక లావాదేవీలపైనా కూపీ లాగే ప్రయత్నం చేశారు. అయితే మిథున్ రెడ్డి కొన్ని ప్రశ్నలకే సమాధానం చెప్పినట్టు సమాచారం. విచారణ అనంతరం మిథున్ రెడ్డి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి, దానిపై ఆయన సంతకాన్ని తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు మిథున్ రెడ్డిని న్యాయవాది సమక్షంలో విచారించారు.

## ఈ-వేస్ట్‌తో ఆరోగ్యానికి హాని : పట్టాభి

**గుంటూరు,కలంకౌంటర్ :** ప్రపంచంలో ఈ వేస్ట్ ఎక్కువగా జనరేట్ అవుతున్న దేశాలలో భారతదేశం మూడవ స్థానంలో ఉందని, 3.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఈ వేస్ట్ దేశంలో జనరేట్ అవుతూందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్ తెలిపారు. ఈరోజు మూడవ శనివారం అయినందున, “ఈ - చెక్” థీమ్ పేరుతో ఈ వేస్ట్ నిర్వహణ పై గుంటూరు నగరం లోని విజ్ఞాన్ మందిరంలో నిర్వహించిన “స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర” కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ వేస్ట్ ని సరిగ్గా సైంటిఫిక్ పద్దతిలో డిస్పోజ్ చేయకపోతే పర్యావరణానికి నష్టం జరగడంతొ పాటు ఆరోగ్యానికి హాని కూడా జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ రోజు నుంచి ప్రతి మున్సిపాలిటి, కార్పొరేషన్ లో ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్ లు ప్రారంభిస్తున్నామని పట్టాభి రామ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, గుంటూరు ఈస్ట్ ఎంఎల్ఏ నజీర్ అహ్మద్, ప్రత్తిపాడు ఎంఎల్ఏ బూర్ల రామాంజనేయులు, గుంటూరు మేయర్ షేక్ సజీల, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాణ స్వీకారం లో వై వి సుబ్బారెడ్డి,వెలంపల్లి




**విజయవాడ,కలంకౌంటర్ :** రామవరప్పాడు ఎం కన్వెన్షన్ నందు నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి తో కలిసి పాల్గొన్న మాజి మంత్రి, పశ్చిమ వైసీపీ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు., మాజీ మంత్రి జోగి రమేష్,మల్లాది విష్ణు,దేవినేని అవినాష్. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, శాసన మండలి సభ్యులు, రాష్ట్ర స్థాయి మాజి చైర్మన్లు, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.



VAARAHI
— SILKS —
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON INSTAGRAM FACEBOOK

# మజ్జిగ చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి





**కర్లపాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** కర్లపాలెంలో జాతీయ రహదారి పక్కన ఇటీవల నూతనంగా ప్రారంభించిన శ్రీ షణ్ముఖ ఫ్యూయల్ స్టేషన్ ( పెట్రోల్ బంక్ ) లో వేసవికాలం కావడంతో కష్టమర్ల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం వైయస్సార్ సిపి బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రారంభించారు. కష్టమర్లకు, నాయకులకు కోన మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ మేనేజింగ్ డైరెక్టర్ పేరాల వెంకట సురేష్, వైయస్సార్ సిపి కర్లపాలెం మండల అధ్యక్షుడు ఎల్లావుల ఏడుకొండలు, వైస్ ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు, వైయస్సార్ సిపి జిల్లా కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, వైఎస్ఆర్ సీపీ బాపట్ల నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు ఆట్ల నాగేశ్వర్ రెడ్డి, బాపట్ల నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ,పెదపులుగు వారి పాలెం సర్పంచ్ అక్కల శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్, గణపవరం సర్పంచ్ దేవరకొండ అంకమ్మ, ఎంపీటీసీ ఎస్.కె ఆసిఫ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి అమీర్ బేగ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం దిశగా - జనవాణి..





**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతిలో శనివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా జరిగిన జనవాణిలో కార్యక్రమంలో ప్రజలు తమ వినతులను అందించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అత్యవసర పనిపై వెళ్ళడంతో.. జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి అధికారులతో కలిసి వినతలను స్వీకరించారు. ప్రజల నుంచి జనవాణిలో మొత్తం 36 వినతులు రాగా.. వచ్చిన వినతుల్లో అత్యధికంగా మున్సిపల్ కార్పోరేషన్ కు సంబంధించిన వినతులు, రెవెన్యూ, విద్యుత్ శాఖకు చెందిన వినతులు, టిటిడికి సంబంధించి వినతులు, పోలీస్ శాఖ, ఆర్టీసికి సంబంధించిన వినతులు అందాయి. ఈ వినతులను శాఖల వారీగా విభజించి ఆయా శాఖాధిపతులకు పంపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ కార్పోరేషన్ సహాయ కమిషనర్ అమరయ్య, డిఈ భవాణి, విద్యుత్ శాఖ ఏఈ ఉమాపతి మరియు కార్పోరేటర్లు, కూటమి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వర్ల రామయ్య కు శుభాకాంక్షలు

**- తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే**



**కందుకూరు,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యను తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల కమిటీ చైర్మన్ గా నియమించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు , ఐటి శాఖ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ధన్యవాదాలు తెలియజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం వర్ల రామయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రామయ్య ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి గడ్డం నవీన్ తదితరులు ఉన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పిల్లలు, గర్భిణీలకు ప్రమాదం

● స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జోనల్ ప్రత్యేక అధికారి బి.రాజశేఖర్







**విజయనగరం,కలంకౌంటర్ :** ఇళ్లు, కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపార సంస్థల్లో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులను శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించడం ఎంతో ముఖ్యమని ఉత్తరాంధ్ర జిల్లాల ప్రత్యేక అధికారి, రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ అన్నారు. ఈ వ్యర్థాలను సరైన రీతిలో తొలగించకపోతే వాటి నుంచి వెలువడే రసాయనాలు పిల్లలు, గర్భిణీలకు ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తాయని చెప్పారు. ఇ-వ్యర్థాలను శాస్త్రీయ విధానంలో తొలగించనట్లయితే వాటి నుంచి వెయ్యి రకాల ప్రమాదకర రసాయనాలు వెలువడతాయని, వాటిని పీల్చిన గర్భిణీలకు, వారి గర్భంలోని శిశువుకు ఇవి ఎంతో హానికలిగిస్తాయన్నారు. ప్రజల్లో ఇ-వ్యర్థాల పై అవగాహన తక్కువగా వుందని, ఈ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇ- వ్యర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, వాటిని సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మూడో శనివారం సందర్భంగా నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ఇ-వ్యర్థాలపై నగరంలో శనివారం నిర్వహించిన ర్యాలీలో జోనల్ ప్రత్యేక అధికారి బి.రాజశేఖర్, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ పాల్గొన్నారు. పైడితల్లి అమ్మవారి ఆలయం నుంచి కోట వరకు నిర్వహించిన ర్యాలీలో వారు విద్యార్థులు, మహిళలతో కలసి పాల్గొన్నారు. అనంతరం కోట వద్ద విద్యార్థులు, మహిళలతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి బి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 2022 నాటికి 8 కోట్ల టన్నుల ఇ-వ్యర్థాలు వున్నట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థ తన నివేదికలో వెల్లడించిందని, ఇందులో ఇరవై మిలియన్ టన్నులు మాత్రమే రీసైక్లింగ్ జరుగుతున్నట్టు పేర్కొందని తెలిపారు. మిగిలిన ఇ-వ్యర్థాలన్నీ అశాస్త్రీయ విధానంలోనే తొలగించడం జరుగుతోందని, ఇది మానవాళి మనుగడకే ప్రమాదకరమన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు తమ దేశాల్లో ఉత్పత్తి అయిన ఇ-వ్యర్థాలను అభివృద్ధి చెందుతున్న దేశాల్లోకి ఓడల ద్వారా పంపిస్తున్నాయని ఇది ఎంతో ఆందోళనకరమన్నారు. ప్రజలు తమ ఇళ్లలోని పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను నగర పాలకసంస్థ ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. ఇ-వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగిస్తే వాటి నుంచి ఎంతో విలువైన బంగారం, వెండి, ప్లాటినం వంటి లోహాలను వెలికితీయవచ్చన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కోట వద్ద ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కౌంటర్‌ను ప్రత్యేక అధికారి పరిశీలించారు. వాటిని ఎక్కడకు తరలించేదీ కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, మునిసిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఆర్.డి.ఓ. కీర్తి, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణచక్రవర్తి, కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. బి.బి.సరిత తదితరులు పాల్గొన్నారు.

**పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ప్రత్యేక అధికారి..** జిల్లాలో ఒక రోజు పర్యటన నిమిత్తం శనివారం విజయనగరం చేరుకున్న జోనల్ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ ముందుగా జిల్లాపరిషత్ అతిథిగృహానికి చేరుకున్నారు. అక్కడ జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం పైడితల్లి అమ్మవారి ఆలయాన్ని దర్శించారు. ఆలయం వద్ద కార్యనిర్వహణ అధికారి కె.ఎన్.వి.డి.వి. ప్రసాదరావు స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

# నున్న గీతమందిరంలో మహా సంప్రోక్షణ కుంభాభిషేం కార్యక్రమాలు ప్రారంభం

● వైఖానస ఆగమానుసారం త్రయాహ్నిక దీక్షతో కుంభాభిషేకం

● ఏర్పేడు పీఠం ఉత్తరాధికారి అసంఘానందగిరి స్వామి, పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు





**విజయవాడ రూరల్,కలంకౌంటర్ :** విజయవాడ రూరల్ మండలం నున్నలోని గీతామందిరం మహా సంప్రోక్షణ కుంభాభిషేకం కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో శనివారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలను వైఖానస ఆగమనుసారం త్రయాహ్నిక దీక్షతో మహా సంప్రోక్షణ పూర్వక కుంభాభిషేకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. తిరుపతి సమీపంలోని ఏర్పేడు పీఠం ఉత్తరాధికారి అసంఘానందగిరి స్వామి పర్యవేక్షణలో అర్చకస్వామి రొంపిచర్ల దత్తకుమార్ ఆధ్వర్యంలో వైదిక పండితులు గోపూజ, విష్వక్సేన, పుణ్యాహవాచన, పంగాగవ్యప్రాసన, రుత్విక వరణం, అకల్మషహోమం, రక్షా బంధన హోమం, వాస్తు పూర్ణాహుతితో కుంభాభిషేకం ప్రారంభమైంది. గీతా మందిరంలో శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహం ప్రతిష్టించి పుష్కరకాలము పూర్తయినందున ఈ మహా సంప్రోక్షణ కుంభాభిషేకం నిర్వహణకు గీతమందిర భక్త బృందం శ్రీకారం చుట్టింది. శ్రీ మహర్షి సద్గురు మలయాళ స్వామి వారి దివ్యాశీసులతో ఏర్పేడులోని శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి వారి ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ వరకు మహా సంప్రోక్షణ కుంభాభిషేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మహా సంప్రోక్షణ కుంభాభిషేకంలో భాగంగా తొలి రోజున పలువురు దంపతులు పీఠలపై కూర్చొనగా, అసంఘానందగిరి స్వామి వారి అభిభాషం చేశారు. సాయంత్రం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన, అఖస్త్రదీపారాధన, మృత్స్యంగ్రహణనం, అంకురార్పణ, అగ్ని మదనం, సర్వాగ్ని కుండేషు, అగ్ని ప్రణయం, కళాపకర్షణము, కలాపకర్షన హోమం, యాగశాలలో కుంభస్థాపన, నివేదన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలను నిర్వహించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం





**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.జగన్ మోహన రావు అధ్యక్షత వహించారు. కాలేజీయేట్ కమీషనర్ వారి ఉత్తర్వులను అనుసరించి శనివారం ఈ చెక్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య జగన్ మోహనరావు మాట్లాడుతూ ఈ ఎలక్ట్రానిక్స్ కు సంబంధించిన సెల్ ఫోన్లు గాని,పాత చార్జర్లు గాని, కంప్యూటర్లకు సంబంధించిన సామాగ్రి గాని నిల్వ ఉంచటం వల్ల అనేక సమస్యలు కలుగుతాయని, మనం వీటి విషయంలో తగు జాగ్రత్త తీసుకుని సమ సమాజ స్థాపనకు మనం స్వచ్ఛంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు, అధ్యాపక వర్గానికి ఒక సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశంలో బంటుమిల్లి ఎంపీడీవో శైలజ ఈ చెక్ గురించి ఒక సమగ్ర నివేదికను వివరించారు, బంటుమిల్లి మండలాన్ని స్వచ్ఛంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ బండి దేవ జయరాజు, ఐ.క్యు. ఎ. సి కోఆర్డినేటర్ హిమాలినీ దేవి, జహీదా బేగం,చలం ప్రసాద్, సుజాత. జ్యోత్స్న, రత్న అధ్యాపకులు పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి బి ఆనంద్ కుమార్ సారధ్యంలో జరిగింది.

# వ్యాపారులూ తస్మాత్ జాగ్రత్త!

● ఫోన్ పే.. గూగుల్ పే.. ద్వారా మీకు బిల్లులు చెల్లించే వారిపై అప్రమత్తంగా ఉండండి.

● పరాసుపేటలో ఓ వ్యాపారిని బురిడి కొట్టించిన వైనం.

● పోలీసులను ఆశ్రయించిన బాధితుడు.

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం పరాసుపేటలో ఒక కిరాణా వ్యాపారి వద్ద బాసుమతి రైస్ కొనుగోలు చేసి 14400 రూపాయలకు బిల్లు చేశాడు. స్కానర్ పనిచేయడం లేదు మీ మొబైల్ నెంబరు చెప్పండి అని అడిగి 14400 రూపాయలు అక్కౌంట్ లో వేసినట్లుగా స్క్రీన్ షాట్ చూపించి బియ్యం బస్తాలు తీసుకుని వెళ్ళిపోయాడు. విషయాన్ని తెలుసుకున్న వ్యాపారి మచిలీపట్టణం చిలకలపూడి పోలీసులను ఆశ్రయించాడు. పిర్యాదు అందుకున్న పోలీసులు సిసి కెమెరాల ఫుటేజి పరిశీలించగా పథకం ప్రకారమే మోసానికి పాల్పడినట్లు నిర్ధారణకు వచ్చారు. మోసగించిన వ్యక్తి తన ముఖం కనిపించకుండా, వాహనం నెంబరు కనిపించకుండా జాగ్రత్తలు వహించాడు. ఒక్క కెమెరాలో మినహా అన్ని కెమెరాలలో ముఖం కనిపించకుండా క్యాప్ తో కవర్ చేసినట్లు గమనించారు. మోసపోయిన తరువాత బాదపడటం, పోలీసులను ఆశ్రయించడం కన్నా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం శ్రేయస్కరం .

# ప్రకాశం జిల్లాలో జీరో సైబర్ క్రైం

● 30 ఫోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు ● ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసుల విధి నిర్వహణ

● జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం ● కొత్తగా 10 పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

● హెూం మంత్రి వి అనిత



(మొదటిపేజీ తరువాయి)

భద్రతను పెంచుతామన్నారు. బాధితులకు న్యాయం చేయడం,నేర విచారణలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమన్నారు. ఏ శాఖకు చెందిన వారో కూడా చెప్పకుండా గత ఐదేళ్లు మహిళా పోలీసుల సేవలను గత ప్రభుత్వం వాడుకుందని హెూంమంత్రి అన్నారు. మహిళా పోలీసుల ద్వారా అవగాహన పెంచి నేరాల పట్ల ప్రతి కుటుంబాన్ని అప్రమత్తం చేస్తామని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు. మహిళా పోలీసుల విద్యార్హతలను బట్టి తగు శిక్షణనిచ్చి వారి సేవలు సమర్థవంతంగా ఉపయోగించుకునేందుకు కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ విభాగంలోని సాంకేతిక బృందాలకు మరింత నైపుణ్యమందించి పటిష్టంగా మారుస్తామన్నారు. 95-బ్యాచ్ సీఐలను డీఎస్పీలుగా ప్రమోట్ చేసే విషయంలో కోర్టు నుంచి ఇటీవల ఊరట లభించిందన్నారు. సూపర్ న్యూమరీ పోస్టులపైన కూడా దృష్టి పెడతామన్నారు. కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి సమస్యలను అధిగమించి 6వేల మంది నియామకం చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసే '112 టోల్ ఫ్రీ నంబర్' విషయంలో ఏ ఇబ్బంది లేదన్నారు. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే అప్పటికప్పుడు సరి చేస్తామన్నారు. తుళ్లూరు కేంద్రంగా పోలీస్ అకామిడేషన్ కోసం 8 ఎకరాల స్థలం కావాలని సీఆర్డీఏని కోరనున్నట్లు స్పష్టం చేశారు. ఏ ఆడపిల్లను వేధించినా, దూషించినా కూటమి ప్రభుత్వం ఒకేలా స్పందిస్తుందని హెచ్చరించారు. సమీక్షకు ముందు గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని హెూంమంత్రి అనిత పరిశీలించారు. అనంతరం స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగంగా ప్రతినెలా మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రాంతాలలో స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని నిర్వహించాలన్న కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు గుంటూరు పోలీస్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత స్వయంగా చీపురు పట్టి చెత్తను ఊడ్చి పారిశుద్ధ్యకార్మికుల్లో ఉత్సాహం నింపారు. పరిశుభ్ర, ఆరోగ్య, హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో మన ఇళ్లు, వీధులను పరిశుభ్రంగా మార్చుకోవడం అనివార్యమన్నారు. హెూంమంత్రి అనిత అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠీ, గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ , పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, బాపట్ల ఎస్పీ తుషార్ డూడి, నెల్లూరు అడిషనల్ ఎస్పీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్రులో ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా శనివారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంటుమిల్లి మండలం పెందూరు గ్రామంలో పర్యటించి ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎల్ అజయ్ ఘోష్ మాట్లాడుతూ ఉపాధి కార్మికుల సమస్యలపై కూలి రేట్లు పెంచాలని 200 రోజులు 600 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ,కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకం యూపీఏ ప్రభుత్వంలో వామపక్ష పార్టీల మద్దతుతో పరిపాలన చేస్తున్న కాలంలో సిపిఎం పక్ష పార్టీలు వ్యవసాయ కార్మికులకు చట్టం చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చితెచ్చిన చట్టం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయని చూస్తున్నాయన్నారు. ఉపాధి కార్మికులకు 200 రోజులు పని కల్పించాలని 600 రూపాయలు కనీస వేతనం అమలు చేయాలని బిల్లులు బకాయిలు వెంటనే చెల్లించాలని ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ అనుసంధానం చేయడం ఆపాలని తదితరులు డిమాండ్లపై మే 5వ తారీఖున కలెక్టర్ కార్యాలయం దగ్గర జరగనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్రశేఖర్, కృష్ణ, శ్యాము ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# సన్మార్గంలో జీవించకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్






**విజయనగరం,కలంకౌంటర్ :** జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న రౌడీ షీట్లు మరియు ఇతర బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో సంబంధిత పోలీసు అధికారులు ఏప్రిల్ 19న జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్లకు పిలిచి, మంచి ప్రవర్తన కొరకు కౌన్సిలింగు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, వారు నిర్వర్తించే పనులు, ప్రస్తుత వారి జీవన విధానం పట్ల నిఘా పెట్టాలని అధికార్లును జిల్లా ఎస్పీ ఆదేశించారు. రౌడీ షీటర్ల దురుసుగా ఉంటూ, మళ్ళీ నేరంకు పాల్పడే అవకాశం ఉన్నట్లుగా వారి ప్రవర్తన ఉన్నట్లయితే వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, వారిని మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నేర ప్రవృత్తిని విడనాడ కుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాల న్నారు. అదే విధంగా వివిధ బ్యాడ్ క్యారక్టరు షీట్లు కలిగిన వ్యక్తులను వారు నివాసం ఉంటున్న పరిధిలో పోలీసు స్టేషనుకు పిలిచి, కౌన్సిలి ంగు నిర్వహించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా వారి జీవనోపాధికి చేస్తున్న వృత్తులు, ఎక్కడ పని చేస్తున్నదన్న విషయాలపై ఆరా తీయాలన్నారు. బిసి షీట్లు కలిగిన వ్యక్తులకు లేటెస్ట్ ఫోటోలు తీసి, హిస్టరీ షీట్లులో పొందుపర్చాలని, వారి వివరాలను, ఫోటోలను సిసిటిఎన్ఎస్ లో నిక్షిప్తం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీగారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు తమ స్టేషను పరిధిలోని బిసిలను, రౌడీలను స్టేషనుకు పిలిచి, వారి నేర ప్రవర్తన, జీవనోపాధి, చేస్తున్న వృత్తులు గురించి ఆరా తీసి, రికార్డుల్లో వివరాలను నమోదు చేసారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల కౌన్సిలింగ్ ప్రక్రియను సంబంధిత డీఎస్పీలు, సిఐలు పర్యవేక్షించారు.

# ఈ- వేస్ట్ ను ఇవ్వండి - నగర అభివృద్ధికి సహకరించండి - కమిషనర్ ఎన్.మౌర్య








**తిరుపతి,కలంకౌంటర్ :** ప్రమాదకరమైన ఎలక్ట్రానిక్ వేస్ట్ తమకు అందజేసి నగర శుభ్రతకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర లో భాగంగా శనివారం ఈ-వేస్ట్ సేకరణ, నిర్వహణపై నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ కార్యాలయం నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వరకు సాగిన ఈ ర్యాలీ ని కమిషనర్ ఎన్.మౌర్య, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఏపీఎంఐడిసి డైరెక్టర్ విజయకుమార్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నారాయణ, అధికారులు పాల్గొని ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జనవరి నెలలో పరిశుభ్రత – పచ్చదనం, ఫిబ్రవరి నెలలో వేర్వేరుగా చెత్త సేకరణ, మార్చిలో ప్లాస్టిక్ నియంత్రణ థీమ్ తో ప్రజల్లో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఏప్రిల్ నెలలో ఈ-వేస్ట్ నియంత్రణ థీమ్ తో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఎలక్ట్రిక్ దుకాణాల వద్ద వేస్ట్ సేకరించామని అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆర్ఆర్ఆర్ సెంటర్ ను న్యూ బాలాజి కాలనీలోని అన్నా క్యాంటీన్ సమీపంలో ఏర్పాటు చేశామని ఈ-వేస్ట్ ను అక్కడ ఇవ్వ వచ్చునని అన్నారు. అలాగే అన్ని సచివాలయాల వద్ద కూడా ఇవ్వవచ్చునని తెలిపారు. ఇలా సేకరించిన వేస్ట్ ను సురక్షితంగా రీ సైకిల్ చేస్తామని అన్నారు. ప్రజలు ఈ-వేస్ట్ ను మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి కూడా అందించవచ్చునని తెలిపారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. జన్మభూమి, పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ వేస్ట్ వలన కాలుష్యం పెరుగుతోందని దీన్ని నియంత్రించేందుకు ప్రత్యేక కార్యక్రమం రూపొంచించారని అన్నారు. ఇందులో అందరూ భాగస్వాములై ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణకు సహకరించాలని అన్నారు. స్వచ్ఛ తిరుపతి సాధనకు అందరూ సహకరించాలని అన్నారు. యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, ఏపీఎంఐడిసి డైరెక్టర్ విజయకుమార్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ మాట్లాడుతూ నగరం సుందరంగా, పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి బాధ్యత అన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా, తడి, పొడి చెత్త గా వేరు చేసి నగరపాలక సంస్థ సిబ్బందికి అందించి నగర శుభ్రత కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ-వేస్ట్ అందించిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, సర్వేయ-ర్ కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థుల నమోదునకు కార్పొరేట్ స్టైల్‌లో ప్రభుత్వ స్కూళ్ల ప్రచారం

- రంగు రంగుల కరపత్రాలను ముద్రించిన నున్న హైస్కూల్
- ఇంటింటికీ వెళ్లి పాఠశాల విశిష్టత, విజయాలు, సౌకర్యాలు వివరిస్తున్న ఉపాధ్యాయులు



**విజయవాడ రూరల్,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు, మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కార్పొరేట్ విద్యాసంస్థల తరహాలో విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. బడి బాట కార్యక్రమంలో భాగంగానే విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి నున్న జడ్పీ హైస్కూల్‌లో ఉన్న సౌకర్యాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాఠశాల విద్యార్థులు, విద్య, క్రీడలు, ఇతర రంగాలలో సాధిస్తున్న విజయాలు, ప్రభుత్వం నుంచి అందుకుంటున్న అవార్డులు, బహుమతులను తెలియజేస్తూ, కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా రంగు రంగుల కరపత్రాలను ముద్రించారు. ఆయన ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ఆ కరపత్రాలను పంపిణీ చేస్తూ విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించాలంటూ అభ్యర్థించారు. ఇప్పటి వరకు ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ స్కూళ్ల యాజమాన్యాలు, రంగు రంగుల బ్రోచర్లతో పిల్లలను ఆకట్టుకునేలా ఇంటింటి ప్రచారం చేయగా, నున్న జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, కార్పొరేట్‌కు ధీటుగా ప్రచారం చేస్తుండటం తల్లిదండ్రులు, విద్యార్థులను ఆకట్టుకుంది. స్థానిక నున్న శివారు మోడల్ హౌసింగ్ కాలనీలో శనివారం చేపట్టిన విద్యార్థుల నమోదు కార్యక్రమానికి తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది. ఒక ప్రైవేటు పాఠశాలలో తన పిల్లలను చదివిస్తున్న తల్లి, ఉపాధ్యాయుల ప్రచారం, కరపత్రాలను చూసి, తన పిల్లలను హైస్కూల్ చేర్పించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో ఏటా 500కుపైగా మార్కులు సాధించే వారు కనీసం పది మంది ఉంటున్నారని తెలిపారు. క్రీడలలో తమ స్కూల్ ఉమ్మడి కృష్ణాజిల్లాలో మొదటి స్థానం, రాష్ట్రంలో రెండోస్థానం సాధించినట్లు తెలిపారు. అంకితభావంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని, ఈ నేపథ్యంలో వేలాది రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో చేర్పించడంకంటే, పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించడం మేలని తెలిపారు. పిల్లలను బడిలో చేర్పించడం తల్లిదండ్రుల పనని, పైసా ఖర్చు లేకుండా విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని ఆయన వివరించారు.



నగరంలో శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం దర్శించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్.
-విజయనగరం,కలంకౌంటర్ :

# మజ్జిగ పంపిణీ






**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు.

# శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామినీ దర్శించుకున్న ఎమ్మెల్యే లు ఇంటూరి, సోమిరెడ్డి




**వలేటివారిపాలెం,కలంకౌంటర్ :** మండలం లోని మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ,సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు ఇంటూరి నాగేశ్వరరావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఇంటూరి నాగేశ్వరరావు కి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాగర్ బాబు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, ప్రగడ శ్రీనివాసులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు జాతికే గర్వకారణం సర్దార్ గౌతులచ్చన్న..

- సర్దార్ గౌతులచ్చన్నకు నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి..

**విజయవాడ, కలంకౌంటర్ :** బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికోసం జీవితకాలం కృషిచేసిన చిరస్మరణీయుడు సర్దార్ గౌతులచ్చన్న జీవితం నేటి యువత రానికి ఆదర్శమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. సర్దార్ గౌతులచ్చన్న వర్ధంతి సందర్భంగా శనివారం ఆగిరిపల్లి గ్రామంలో గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతులచ్చన్న అని పేర్కొన్నారు. గౌతులచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్ అని ఆయన పేర్కొన్నారు. రైతు బాంధవుడిగా, బడుగు బలహీన వర్గాల పెన్నిధిగా గౌతులచ్చన్న నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చిత్ర లేఖన, వ్యాస రచన పోటీలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఇంటాక్ భారత జాతీయ కళా సంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ మచిలీపట్టణం చాప్టర్ ఆధ్వర్యంలో స్థానిక బచ్చు పేట ఎస్ వి పబ్లిక్ స్కూల్ నందు చిత్ర లేఖన ,వ్యాస రచన పోటీలు మై మాన్యుమెంట్స్ సెల్ఫ్ అను అంశం పై నిర్వహించారు. 70 మంది విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహం గా పాల్గొన్నారు మెరుగైన ప్రదర్శన కనబరచిన వారికి ప్రశంస పత్రాలు సంస్థ కన్వీనర్ డా ఉడత్తు శ్రీనివాసరావు విద్యార్థులకు అందచేశారు. ఈకార్యక్రమంలో సయ్యద్ పీర్, టీచర్ శ్రీ దేవి, టీచర్ నాగ లక్ష్మి, కన్వీనర్ డా ఉడత్తు శ్రీనివాస రావు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయిని విజయ మాధవి పర్యవేక్షణలో పోటీలు జరిగాయి . డా ఉడత్తు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి పోటీల వల్ల విద్యార్థుల సృజనాత్మక పెరుగుతుంది అన్నారు. తద్వారా వ్యక్తిత్వ వికాసం మెరుగుపడుతుందన్నారు.

# చీపురు పట్టిలి.. ..చెత్తను ఊడ్చి.... స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర సాకారానికి ఎమ్మెల్యే ఇంటూరి భాగస్వామ్యం




**కందుకూరు,కలంకౌంటర్ :** స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం . డా అజ్మల్ హుస్సేన్ ఆసుపత్రి సమీపంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పురపాలక శాఖ బాధ్యులతో కలసి ఆ ప్రాంతవాసులు వందలాదిమంది తరలిరాగా, వారికి చెత్త నిర్వహణపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ వేస్టేజ్ ఇంట్లో ఉండటం వలన జరిగే అనర్థాలు వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో మాట్లాడుతూ, చెత్త నిర్వహణ సక్రమంగా ఉంటే పట్టణం పరిశుద్ధంగా ఉంటుందని, ప్రజల ఆరోగ్యాలు పరిఢవిల్లు తాయని చెప్పారు. అనంతరం స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే ఇంటూరి దృష్టికి తీసుకువచ్చారు. తదుపరి ఈ వేస్ట్ చెత్త నిర్వహణ వాహనాన్ని ఆయన పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ప్రజల వద్ద నుండి చెత్తను స్వీకరించి ఈ వేస్ట్ వాహనంలో వేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రీ పూజ, కమిషనర్ అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, వడ్డెళ్ల రవిచంద్ర ,ముచ్చు శ్రీను, తానికొండ శ్రీను,మూస,ముసలయ్య, సుధాకర్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# సర్దార్ గౌతు లచ్చన్న కార్య దక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్

- ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా మచిలీపట్నం బస్టాండ్ సెంటర్ వద్ద గల స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న కాంస్య విగ్రహానికి మాజీ ఎంపీ, ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు ఆ మహనీయునికి అర్పించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొద్దిసేపు మౌనం పాటించి, ఆ మహనీయుని సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ.... సర్దార్ గౌతు లచ్చన్న సాహసానికి, కార్య దక్షతకు మెచ్చి ప్రజలు ఇచ్చిన కితాబే సర్దార్ అని, సర్దార్ గౌతు లచ్చన్న భారతదేశ స్వాతంత్ర పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు కూడా వెళ్లారు అన్నారు. మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులతో విభేదించి ఎంతో పోరాటం చేసిన మహెూన్నత వ్యక్తి అన్నారు. ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం సర్దార్ గౌతు లచ్చన్న పోరాటం చేశారు అన్నారు. తెలుగువారి రాజకీయ జీవనము లో స్వాతంత్రానికి ముందు, తరువాత ప్రభావితం చేసిన నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న, కేవలం స్కూలు విద్యకే పరిమితమైన ఆచార్య గోగినేని రంగ ప్రథమ అనుచరుడుగా, తెలుగులో మంచి ఉపన్యాసకుడిగా, రాజాజీ ఉపన్యాసాల అనువాదికుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగు వర్గ పోరాటజీవి సర్దార్ గౌతు లచ్చన్న అన్నారు. స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన మహనీయుడు అన్నారు. స్వాతంత్రోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న, జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా చరిత్రలో నిలిచిపోయారు అన్నారు. మహాత్మా గాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపునిచ్చినప్పుడు ఎంతో ప్రభావితుడైన సర్దార్ గౌతు లచ్చన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారు చేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి ఆహుతి చేశాడు అని పోరాట యోధునిక సర్దార్ గౌతు లచ్చన్న ప్రజల హృదయాలలో ఇప్పటికీ ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారు అన్నారు. స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని, భావితరాలకు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న జీవిత విశేషాలను తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లోరాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య ,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రాము , బండి రామకృష్ణ , ,టీడీపీ నాయకులు మోటమరి బాబాప్రసాద్ ,గోపు సత్యనారాయణ ,బత్తిన దాసు , హసీం బేగ్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని ,మాదివాడ రాము ,గడ్డం రాజు,తలశిల సోమశేఖర్ , కుక్కల సత్యనారాయణ ,అన్నం ఆనంద్ ,గోకుల శివ ,ఇలియాస్ బాషా ,కాగితా వెంకటేశ్వరావు ,కట్టా అంజిబాబు ,భాగ్యరావు ,కాగిత గోపాల రావు ,పీవీ ఫణి ,పాషా , ఒడ్డు నాగరాజు ,గున్నం నాగబాబు ,యార్లగడ్డ సీతరామయ్య ,వేముల కృష్ణ రావు , బొర్రా నాగరాజు ,అజీమ్ , ఆరిఫ్ , సుశీల , నీరజ ,అనిత ,బొర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ మచిలీపట్నం గా తీర్చిదిద్దడమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యం

- 45వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్. పి. వి. ఫణి కుమార్





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలో సచివాలయ సిబ్బంది, డివిజన్ శానిటేషన్ సిబ్బంది తో కలిసి తెలుగుదేశం పార్టీ 45వ డివిజన్ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ డ్రైనేజీలలో ప్లాస్టిక్ తో ఉన్న వ్యర్థాలను తీసివేసి, అంబేద్కర్ సర్కిల్ వద్ద, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ సాక్షిగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు, ఈ సందర్భంగా పి. వి. ఫణి కుమార్ మీడియాతో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని ఎంతో పరిశుభ్రంగా ఉంచే విధంగా కార్యక్రమాన్ని రూపొందించారు అన్నారు. అందులో భాగంగానే మచిలీపట్నం నగరంలో మంత్రి కొల్లు రవీంద్ర సూచనలతో మచిలీపట్నం నగరం 45వ డివిజన్ నందు గల శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసి, డ్రైనేజీలలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను శనివారం తొలగించడం జరిగింది అన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఉంది అని, ముఖ్యంగా ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయి అని, డ్రైనేజీలలో ప్లాస్టిక్ వేయడం వల్ల ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయి అని, ప్లాస్టిక్ రహిత మచిలీపట్నం ను చేయడంలో మనమందరం భాగస్వాములం కావాలి అన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో మచిలీపట్నం నగరం 45వ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దడానికి డివిజన్ ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్ర కార్యక్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ఆరోగ్యవంతమైన, ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపటానికి ప్రతి ఒక్కరూ సంసిద్ధులు కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ సచివాల అడ్మిన్, షేక్ అల్లా బక్షు, సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ, మాచవరపు మానస తదితర సచివాలయ సిబ్బందితోపాటు, డివిజన్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛంద్ర కార్యక్రమం






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక గోసంఘం కాలనీ లో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, బత్తిన దాసు, అధికారులు పాల్గొన్నారు. మొక్కలు నాటారు.



# మజ్జిగ పంపిణీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న దేవస్థానం ఉపాధ్యక్షుడు సామా కాంతారావు.




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com